జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 10 జూన్ 2025 పేజీలు : 10



## కెసిఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సొంత బిడ్డే చెప్తుంది...



# మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాలబాట



ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 09(ప్రజాజ్యోతి):** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొన్ని వాతావరణంను కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటినుండి ఆర్టిసి లో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభ పరిణామం అని తెలిపారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి




## ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న ఇందిరమ్మ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమూనాఇందిరమ్మఇంటి నిర్మాణాలకు ప్రతి మండల కేంద్రాలలో నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది.అందులో భాగంగానే నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అవుతున్నట్లు హౌసింగ్

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొని మాట్లాడారు.

# ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు


**నడిగూడెం, జూన్ 9, ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమూనాఇందిరమ్మఇంటి నిర్మాణాలకు ప్రతి మండల కేంద్రాలలో నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది.అందులో భాగంగానే నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అవుతున్నట్లు హౌసింగ్ ఎఇ జే ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. 400 చదరపు అడుగుల్లో ఒక బెడ్ రూమ్, హాలు, కిచెన్, ఎటాచ్డ్ బాత్రూంతో నిర్మాణాలు జరిగాయని, ఎలక్ట్రికల్ ప్లంబింగ్, శానిటేషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. 9 పిల్లర్లతో పటిష్టమైన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేశామని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని చూసి అవగాహనతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ




ఎండి గౌతమ్ తో పాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలనకు వచ్చిన సందర్భంగా వారు ఇచ్చిన సూచనల మేరకు పిల్లర్ రూఫింగ్ సిస్టంతో స్లాబ్ పూర్తి చేశామని,వారిచ్చిన సూచనలన్నీటిని పరిగణలోకి తీసుకొని ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నట్లు వారు వివరించారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నాంపల్లి,జూన్,09(ప్రజాజ్యోతి):** బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొని మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సాగుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలన 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతూ ఆర్థిక సంస్కరణలు,దేశ సర్వతోముఖాభివృద్ధికి పలు నూతన చట్టాలు తెచ్చారన్నారు. ప్రపంచంలో భారత్ నాలుగోవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు. పాక్ ఉగ్రవాద ముకలపై భారత్ సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టడం చారిత్రక విజయమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమ్మ కోసం ఒక మొక్క పేరిట ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించుకోవాలని అన్నారు.ఈ



కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చల్లమల కాంతరెడ్డి, పొలగోని శ్రీకాంత్,పానగంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,లక్ష్మయ్య, నరేష్, శంకర్, నారాయణ రెడ్డి,నర్సింహా, ధరమ్ సింగ్, నాంపల్లి శంకర్,తిప్పని శ్రీధర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర పరమేశ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**1.10 వేల ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం,**

**జూన్ 09, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు ఎర్ర పరమేష్ ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చల్ల మల్ల కృష్ణారెడ్డి మృతుడు ఎర్ర పరమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎర్ర పరమేశ మృతదేహం పై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆకస్మిక మృతితో ఎర్ర పరమేష్ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎర్ర పరమేష్ ఎంతో సేవ చేశాడన్నారు. అతని అకాల మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు అందజేశారు. మరో లక్ష రూపాయలను ఆడపిల్లల భరోసా కు అందిస్తానని తెలిపారు. అదేవిధంగా పిల్లల పై చదువులకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. చల్ల మల్ల కృష్ణారెడ్డి వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత ప్రజలు లైన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి

**లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు**

**ఉచిత షుగర్ పరీక్ష పరికరాన్ని అందజేసిన పులుసు వెంకన్న**

**కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన**



**తుంగతుర్తి, జూన్ 9,(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంత ప్రజలు లైన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలని లైన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ ఓ జిల్లా వైస్ చైర్మన్ గుడి పూడి వెంకటేశ్వరరావు అన్నారు.సూర్యాపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నీ విశ్రాంత ఉద్యోగుల భవనంలో లైన్స్ క్లబ్ కంటి వైద్యశాల సౌజన్యంతో ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాల్లో విస్తరించాలన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు వందలాదిమంది నిరుపేదలకు కంటి ఆపరేషన్ లతో పాటు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త పులుసు వెంకన్న గౌడ్ షుగర్ నిర్ధారణ పరికరాలను ఉచితంగా లైన్స్ క్లబ్ కు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి కావలసిన వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ కొండ సంతోష్, తుంగతుర్తి దేవాలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, ఐ హాస్పిటల్ విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, ఆర్గనైజర్ వీరేంద్ర చారి, ట్రైని భీష్మ ప్రియ, లైన్స్ క్లబ్ సభ్యులు పాలవరపు సంతోష్, ఓరుగంటి శ్రీనివాస్, సుభాష్, వీరబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

# హద్దు దాటి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

**జన సంచారంలో పుట్టినరోజు వేడుకలు నిషేధం**

**అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం**

**కోదాడ పట్టణ సీఐ శివశంకర్ హెచ్చరిక**



**కోదాడ టౌన్, జూన్ 9 ( ప్రజా జ్యోతి):** బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తిగత ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ యువకులకు అవగాహన కల్పించారు. ఆదివారం రాత్రి కోదాడలోని బహిరంగ ప్రదేశంలో మిత్రుని పుట్టిన రోజు సందర్భంగా కొందరు యువకులు వేడుక నిర్వహించారు. విచ్చలవిడిగా చిందులేస్తూ అల్లరి చేస్తున్న కొందరు యువకులకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకను ఇంట్లో అమ్మ,నాన్నలు, తోబుట్టువులతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. కేసుల పాలు అయితే జీవితంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలి అనే కల నెరవేరదు అన్నారు. భవిష్యత్తు అంధకారమవుతుందని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన యువకులను హెచ్చరించారు.

# చెరువు మట్టి అక్రమ రవాణాను పట్టించుకోని అధికారులు.





-నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు.
-ఇరిగేషన్ ఏఈ ఫిర్యాదును సైతం లెక్కచేయని పోలీసులు.
-చెరువు మట్టి అక్రమ రవాణా చేసి మామిడి తోటలో డంపింగ్ చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

**మునగాల జూన్ 09(ప్రజా జ్యోతి):-** మునగాల మండలం కలుకోవ గ్రామంలో గత మూడు రోజుల క్రితం చెరువులో జెసిపి మరియు 10 ట్రాక్టర్లతో సుమారు 400 ట్రిప్పుల చెరువు మట్టిని పక్కనే ఉన్న మామిడి తోటలో డంపింగ్ చేశారని కలుకోవ గ్రామానికి చెందిన కొందరు ఇరిగేషన్ శాఖ ఏఈ కు ఫిర్యాదు చేయగ ఏఈ వెంటనే ఆపించడం జరిగింది. అనుమతి లేకుండా ఇప్పటివరకు తరలించిన చెరువు మట్టి విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు చేశారు. అయినా ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కలుకోవ గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలకు పట్టుకొమ్మలైన చెరువులను, కుంటలలో మట్టిని తరలిస్తున్న వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని గుసగుసలాడుతున్నారు. వెంటనే విచారణ జరిపి ఈ మట్టి రవాణా వెనుక ఎవరెవరు ఉన్నారో నిగ్గు తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కలెక్టర్ కు,ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం. కలుకోవా గ్రామంలో చెరువు మట్టిని తరలించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే సూర్యాపేట జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తామని, అదేవిధంగా గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ప్రతి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు అధికారులు కొంతమంది వ్యక్తులకు అనుకూలంగా నడుచుకోవడంతో గ్రామంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఈ విషయంపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

# సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ మహాసభ

- పేద ప్రజలకు ఎల్లవేళలా ఎర్రజెండా అండగా ఉంటుంది : బచ్చన గౌని గాలయ్య
- త్రాగునీరు అందించడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం : పల్లె శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్, జూన్ 9 ( ప్రజా జ్యోతి )** పేద ప్రజలకు ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గౌని గాలయ్య అన్నారు సోమవారం సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ మహాసభ ఆయన పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణత్యాగంతో పదివేల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. అదే స్పూర్తితో సాగు త్రాగునీరుకై ఉద్యమాలు నడుపుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడంలో సిపిఐ ముందుంటుందని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని 10 రోజులకు ఒకసారి రెండు డ్రమ్ముల నీరు అందిస్తే ఎలా వాడుకుంటారని ప్రశ్నించారు. అధికారులకు ఇంటి పన్నులు వసూలు మీద ఉన్న శ్రద్ధ త్రాగునీరు అందించడం లేదని ఆరోపించారు. తాగునీటి సమస్య పరిష్కరించినట్లయితే మున్సిపాలిటీలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం శాఖ మహాసభలో నూతన కార్యదర్శిగా పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఉడత రామలింగం ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఏ రెహమాన్, టంగుటూరి రాములు, బత్తుల సుధాకర్, కొండూరు వెంకటేష్, బెదరకోట యాదయ్య, గంగనపల్లి నరసింహ, పటేల్ నర్సిరెడ్డి, శీను, దాసరి మనోహర్, బద్దుల తేజ, మహేశ్వరం యాదయ్య, బోయ మంకులు, రేగొండ బిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# భూమి సమస్యల పరిష్కారం భూ భారతి తోనే సాధ్యం

**అనంతగిరి, జూన్,09(ప్రజా జ్యోతి)** భూ సమస్యల పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో తాసిల్దార్ హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వద్ద నుండి భూ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ హిమబిందు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు వివరాలను భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించనున్నట్లు తెలిపారు సాదా బైనామా, పిఒపి, భూ విస్తీర్ణంలో మార్పులు పాసుపుస్తకాలు అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారం దిశగా రెవిన్యూ యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హిమబిందు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఆర్ ఐ వెంకటనగేష్ ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అన్నదాతల చెంతకే రెవిన్యూ అధికారులు

భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం



**తుంగతుర్తి, జూన్ 9,(ప్రజా జ్యోతి):** భూభారతి చట్టంతో భూ సమస్యల త్వరగా పరిష్కారం అవుతాయని తుంగతుర్తి తహసిల్దార్ పి దయానందం అన్నారు. మండల పరిధిలో వెంపటి గ్రామంతో పాటు వెంపటి రెవిన్యూ పరిధి తూర్పు గూడెం, దేవుని గుట్ట తండా, రామన్నగూడెం,గొట్టిపర్తి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దయానందం మాట్లాడుతూ.. గ్రామాల్లోని రైతన్నల చెంతకే రెవిన్యూ అధికారులు వచ్చి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈనెల 10 వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో దరఖాస్తులు చేసుకోలేని వారు ఈనెల 20 వ తారీకు వరకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి వీరేందర్, జూనియర్ అసిస్టెంట్ జవహర్, రెవిన్యూ సిబ్బంది సంధ్య, శోభన్, అనిత, ప్రశాంత్, అంగన్వాడి సిబ్బంది ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

చైర్ పర్సన్.



**నడిగూడెం ,జూన్ 9 , ప్రజా జ్యోతి:** ఎన్నో ఏళ్ల తరబడి భూ సమస్యలతో బాధపడుతున్న రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూ భారతి చట్టంను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రూపొందించిందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలపై రెవిన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు రెవిన్యూ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నల మాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని, నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం చేస్తూ నిరంతరం నియోజకవర్గ సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు.¯ ెవిన్యూ సదస్సులో ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ సరిత, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, నడిగూడెం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు



**మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ విద్యను కాపాడటం తోపాటు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల నాగరాజు. సోమవారం మిర్యాలగూడలోని జ్యోతిరావ్ పూలే భవన్ లో పిఎస్ యూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి హాజరైన ఆవుల నాగరాజు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంవిస్మ రించిందన్నారు. మూసివేసిన పాఠశాలలను తెరిచి ప్రభుత్వవిద్యను బలోపేతం చేస్తాము అని మానిఫెస్టోలో ప్రకటించిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రమాణాలు పడిపోయాయని, అన్ని రకాల వసతులు కల్పించి అభివృద్ధి చేయాల్సిన పాలక ప్రభుత్వం విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులా లను మూసివేస్తుందన్నారు ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు . ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు లేకుండా బ్రాంచ్ ల పేరుతో నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై నియంత్రణ చర్యలు లేకపోవడం మూలంగా ఇష్టారాజ్యం గావ్యవహరిస్తూ దోపిడీకి పాల్పడుత ున్నాయన్నారు. వసతులను పాటించకుండా ఆకర్షనీయమైన పేర్లతో లక్షల రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నాయన్నారు. ఈ ఫీజులతో పాటు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ, టై, బ్యాడ్జీలు, బ్యాగుల పేరుతో అదనపు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించి ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేత ఆలోచన విరమించుకొని వసతులను కల్పించాలి. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిఎస్ యూ జిల్లా కన్వీనర్ మచ్చ వంశీ, కో కన్వీనర్ అజయ్, రవి శంకర్, బంటు మహేందర్ రెడ్డి, నల్లగంతుల మనోజ్, మల్ల అజయ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సొంత బిడ్డే చెప్తుంది...





అయినా కేసీఆర్ కు జ్ఞానోదయం కలగట్లేదు...!

ఆరు లక్షల కోట్ల అప్పుల తో తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారు

బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వం

మూడేళ్లలో శ్రీశైలం టన్నెల్ పూర్తి చేసి నీళ్ళు అందిస్తాం

– మంత్రి కోమటిరెడ్డి

**మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజాజ్యోతి ):** పదేళ్ల పాలనలో ఎన్నో అక్రమాలు చేసి, ఆరు లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను కెసిఆర్ అప్పుల కుప్పగా మార్చారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పర్యటనకు వచ్చిన మంత్రి వెంకట్ రెడ్డి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని, సొంత బిడ్డ కవితే చెప్తుందని అయినా కేసీఆర్ కి ఇంకా జ్ఞానోదయం కలగట్లేదు అని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. గోదావరి నది పై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును కట్టేందుకు ప్రయత్నిస్తుందని,ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్ట్ కట్టనివ్వం అని తేల్చి చెప్పారు. అవసరమైతే బనకచర్ల ప్రాజెక్టుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, ఏపీ ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు అడ్డు వచ్చినా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకొని తీరుతామన్నారు. గోష్ కమిటీ ముందు హరీష్ రావు అన్ని అబద్ధాలుచెబు తున్నాడన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడని, ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చాడన్నారు.రాబోయే మూడు సంవత్సరాల్లో శ్రీశైలం టన్నెల్ పూర్తిచేసి నీళ్ల అందిస్తామన్నారు. సొంత బిడ్డే కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని చెప్తుందని, అయినా కేసీఆర్ కు ఇంకా జ్ఞానోదయంకలగట్లేదన్నారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఈ ఐదేళ్ల కాలంలో ఐదు లక్షల ఇండ్లు పూర్తి చేసి తీరుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి కలను నెరవేస్తుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను కేసీఆర్ ఎండబెట్టారు. తాను మంత్రి అయ్యాక ఉమ్మడి నల్గొండ జిల్లాకు 1600 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాదు,చెప్పనివి కూడా చేస్తుందన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని నిరూపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

## రైతులు భూభారతిసదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

ఆర్డీవో సూర్యనారాయణ



**కోదాడ టౌన్, జూన్ 9 ( ప్రజా జ్యోతి):** రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం కోదాడ మండలం ద్వారకుంటలో భూభారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించి మాట్లాడారు. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతులకు అధికారులు రసీదు ఇవ్వాలన్నారు. సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్ అలీ, ఆర్ఐ జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, పాలకి సురేష్ రెవిన్యూ సిబ్బంది రైతులు ఉన్నారు.

## మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతి వేడుకలు




**నాంపల్లి,జూన్,09(ప్రజాజ్యోతి):**మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల నాయకులు నాంపల్లి సంజీవ, కర్నే యాదయ్య ,గంజి సంజీవ ,గౌరు కిరణ్ ,కస్తూరి శ్రీ రామ్ ,ఎదుల్ల యాదగిరి మరియు మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు.



**రామన్నపేట జూన్ 9 ప్రజా జ్యోతి.** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు మూలవిరాలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ జానకి , పూజారి గోపీచార్యులు, కొత్త మాసు మధుసూదన్ శోభారాణి , బాసరాజు అశోక్ కుమార్ ఇందు , సోమ నరసింహ చారి, కొత్త మాసు నవీన్ కుమార్ భవాని, కామిశెట్టి రాధా కిషన్, బైరబోయిన రాజిక,పాండు, దీకొండ మౌనిక, కొత్త మాసం సాత్విక, భక్తులు పెద్ద సంఖ్యల్లో విచ్చేసి పూజలు నిర్వహించారు.

# నామమాత్రపు పనులు కాదు





పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలి...!

– సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని ప్రధాన మురికి కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలని, నామమాత్రపు పనులతో ఇబ్బందులు ఉన్నాయంటూ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం సీతారాంపురం లోని మురికి కాల్వ ను పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. సీతారాంపురం, ముత్తిరెడ్డి కుంట మురికి కాలువల రూపాయలుకేటాయించారన్నారు.ఆయా బ్రిడ్జిల వద్ద కంపచెట్లు, పిచ్చి మొక్కలు , మురికి నీటితో నిండి ఉన్నాయని,ఇటీవల మున్సిపల్ అధికారులు కేవలం బ్రిడ్జి దగ్గర మాత్రమే నామమాత్రంగా పూడిక తీశారని ఆరోపించారు. తీసిన సిల్ట్ బ్రిడ్జిలపైనే వేసి క్లీనింగ్ చేయలేదని దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విమర్శించారు. కాల్వలలో పిచ్చి మొక్కలు మురికి నీరు అలాగే ఉందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున వర్షాలు పడితే నీరు పారకుండా బ్రిడ్జిలో జామ్ అయి సమీపంలో ఉన్న ఇండ్లలో వరద నీరు వచ్చే అవకాశం ఉందన్నారు.నామమాత్రంగా పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కాల్వలో ఉన్న సిల్టును పూర్తిగా తీసివేయాలని కోరారు. వరద నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రవి నాయక్ టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ కౌన్సిలర్ వీరాచారి, భాస్కర్, నాగుల్, సాహెబ్, యాదమ్మ, బాబా, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాజ్య సభ్యులు

స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి గారి ఎనిమిదవ వర్ధంతి వేడుకలుఘనంగా



**మునుగోడు: జూన్,09, (ప్రజా జ్యోతి )న్యూస్..** మాజీ మంత్రి స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మునుగోడు మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మరియు వృద్ధులకు రోగులకు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి వెంకటరెడ్డి, మారగొని అంజయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఈద శరత్ బాబు,యదవల్లి సురేష్ కుమార్,అయితగోని విజయ్, వనం లింగయ్య, దుబ్బ రాజశేఖర్, దోటి కరుణాకర్, సురిగి లింగస్వామి, రవి, జిట్టగోని మల్లేష్, బోయపర్తి సురేష్ పందుల రాజేష్, పందుల సూరన్న, బోయపర్తి సైదులు, ఈదులకంటి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో రాములోరి గుడికి మరో రూ 50 లక్షలు

దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ను కలిసిన మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్

**పాలక వీడు, జూన్ 9(ప్రజా జ్యోతి):** పాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామంలోని సీతారామ స్వామి మరియు పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మరో రూ 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు కానున్నాయని పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ సోమవారం తెలిపారు.కోటి రూపాయల పైచిలుకు వ్యయంతో నిర్మించిన ఈ దేవాలయంలో వసంత మండపం , యాగశాల స్టీల్ గ్రిల్స్, ఫ్లోరింగ్ నిర్మాణం కొరకు గ్రామ ప్రజల సహకారంతో మ్యాచింగ్ గ్రాంట్ క్రింద రూ 10 లక్షలు దేవస్థానం ఎకౌంట్లో జమ చేసినందున సిజిఎఫ్ నిధుల నుండి రూ 50 లక్షలు మంజూరి చేయాలని స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమద ఉత్తమ్



కుమార్ రెడ్డి సిఫారసు చేసిన లేఖతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిసి అందజేసి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ తీర్చిదిద్దబడుతుందన్నారు. పాలకవీడు మండల ప్రజల పక్షాన మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

: ఏసీపీ మధుసూదన్ రెడ్డి




**చౌటుప్పల్, జూన్ 9 ( ప్రజా జ్యోతి ) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్, పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీబీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు వెంకటాచారి పిల్లల తల్లిదండ్రులు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

ఒత్తిడి లేని విద్య వికాసానికి నాంది




**కోదాడ రూరల్, జూన్, 09(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బడిబాటలో భాగంగా కోదాడ మండలం ఎంపీపీ ఎస్ కొమరబండ ఉపాధ్యాయులు ఈరోజు బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మూడు అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి అక్కడ ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లల వివరాలు తీసుకొని తరువాత గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడికి వచ్చే పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు మన ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులు అనగా మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, ఆంగ్ల మాధ్యమంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల విద్యా బోధనలను గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామారావు, ఉపాధ్యాయులు బుర్రి సత్యనారాయణ, స్వర్ణలత, ప్రవంతి, జ్యోతి పాల్గొన్నారు

# సూర్యాపేట బస్ డిపో లో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం





మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాలబాట

ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్,ఆర్థిక శాఖ మంత్రి

మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 09(ప్రజాజ్యోతి):**మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొన్ని వాతావరణంను కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటినుండి ఆర్టిసి లో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభ పరిణామం అని తెలిపారు.గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ అనే ప్రభుత్వ సంస్థను కాపాడుకునేందుకు,ఆర్థికంగా తెలిపారు.పాత బస్సులను,డీజిల్ బస్సులను పక్కకి పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ మంజూరైనాయని వాటిలో 45 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర రాజధాని,ఔటర్ రింగ్ రోడ్ లోపల,హైదరాబాద్ అనే మహానగరంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటుచేసి సామాన్యులకు రవాణా అవసరాలు తీరుస్తూ వాతావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రము లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఆ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి నేరుగా జమ చేయడం జరిగిందని దానితో నేడు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకొని పూర్తి సామర్థ్యంతో రాష్ట్రమంతా బస్సులు నడుస్తున్నాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు మారుతున్న మార్పులను అప్డేట్ చేసుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర రవాణా,బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చుట్టూ సూర్యాపేట నడుమ నల్గొండ అంటూ తెలంగాణ సాయుధ పోరాటం గుర్తు చేసుకుంటూ ప్రజాప్రభుత్వం లో మారుతున్నా కాలానికి అనుగుణంగా, కార్మికుల సంక్షేమం కోరుకుంటూ నేడు సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, కోదాడ లాంటి ప్రాంతాలకి వాతావరణంను కాపాడుకుంటూ 79 ఎలక్ట్రికల్ బస్ లు మంజూరు చేయటం జరిగిందని వాటిలో నేడు 45 ఎలక్ట్రికల్ బస్ లు ప్రారంభం చేయటం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ లో ఎలక్ట్రికల్ బస్ లు నడుస్తున్నాయని త్వరలో నల్గొండ లో కూడా ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసి బస్ లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు అమ్మగారి ఇంటికి, పుణ్య క్షేత్రాలకి ఉచితంగా ఆర్టీసీ ద్వారా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఇందుకు గాను ప్రతి నెల 300 నుంచి 350 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారని తెలిపారు.ఈ ఆర్థిక సహాయం ద్వారా కార్మికుల సంక్షేమం, భవిష్య నిధి, నూతన బస్సులు, కారుణ్య నియామకాలు ఇస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలు ఒక్క నూతన బస్సు గాని, కొత్త ఉద్యోగం గానీ ఇవ్వకుండా ఆర్టీసీని నష్టాల ఊబిలో కురుకొనిపోయేలా చేశారని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి జరిగిందని అన్నారు. ఆర్టీసీని పరిరక్షించుకుంటూ గ్రామాలకు రవాణా వ్యవస్థ చేరుకునేలా భవిష్యత్తులో కొత్త బస్సులు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తండ్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యం నుండి వాతావరణాన్ని కాపాడుకునేందుకు కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేస్తుందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సేవలు అందించి ఆర్థికంగా ఆడబిడ్డలకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ, ఎమ్మెల్యే లు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎక్సక్యూటివ్ డైరెక్టర్లు ఉపేష ఖాన్, వెంకన్న, జేబీఎం సంస్థ ప్రతినిధి ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి

**చండూరు జూన్ 9 (ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపల్ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు,మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8 వ వర్ధంతి సందర్భంగా సోమవారం చండూరు చౌరస్తాలో ఉన్న గోవర్ధన్ రెడ్డి విగ్రహానికి అతని కుమారులు శ్రవణ్ రెడ్డి,శంతన్ రెడ్డిలు, పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆఖరి శ్వాస



వరకు పేద ప్రజల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడిన వ్యక్తి అని కొనియాడారు, ఆయన కాంగ్రెస్ పట్ల చేసిన సేవలు మరువలేవని గుర్తు చేసుకున్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బురకల బిక్షం, జానయ్య,పన్నాల లింగయ్య, వీరయ్య, నగేష్, వెంకట్ రెడ్డి, బీమనపల్లి శేఖర్, చొప్పరి లింగయ్య,ఇరిగి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

భర్త వేధింపులే కారణం అంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లి



**మిర్యాలగూడ రూరల్, జూన్ 09,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడమండలంలోని యాద్గార్ పల్లిలో వివాహిత మహిళ బొంత దివ్య (23) ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలంలోని రాజీవ్ నగర్ కు చెందిన బుడిగపాక శోభ కూతురైన దివ్య ను యాద్గర్ పల్లి గ్రామానికి చెందిన బొంత వెంకటేష్ నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వారికి ఒక బాబు, పాప ఉన్నారు. కాగా గత రెండు సంవత్సరాల నుండి వెంకటేష్ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ప్రియురాలు తల్లి ఆరోపిస్తుంది. ఇదే విషయంపై మృతురాలు దివ్య వెంకటేషుని గట్టిగా నిలదీయడంతో నువ్వు వరకట్నం ఇవ్వలేదని, తక్కువ కులానికి చెందిన దానివంటూ తన కుమార్తెను నానా దుర్భాషలాడుతూ శారీరకంగా, మానసికంగా హింసిస్తూ ఉన్నాడని, ఈ బాధలు తట్టుకోలేకనే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలు తల్లి శోభ ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్



**చిట్యాల జూన్ 09(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణ పరిధిలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా 8వ రోజు సోమవారం నాడు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు వివిధ పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం దా సత్యనారాయణ, సిహెచ్ఓ నర్సింగరావు, సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, మెప్మా టి ఎం సి సరిత, సానిటరీ ఇంచార్జ్ శ్రవణ్ కుమార్, డా. సత్యానరేష్, సిహెచ్ఓ నర్సింగ్ రావు, ఏ ఎన్ ఎం సరళ, పుష్ప, ఆశా కార్యకర్తలు గీత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 64 ధరఖాస్తులు





ప్రజలకు సేవ చేయటమే ఉద్యోగుల భాద్యత

ప్రజవాణి దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

రెవిన్యూ సదస్సులు వినియోగించు కోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 09(ప్రజాజ్యోతి):**రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్ని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకి సేవ చేయటమే ఉద్యోగుల భాద్యత అని,అధికారులు ప్రజల కొరకు అందుబాటులో ఉండి పని చేయాలని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.జిల్లా స్థాయి అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులు,రిజిస్టర్ ల నిర్వహణ,ఫైల్స్ సరైన పద్దతిలో నిర్వహించెందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు.భూ సమస్యలకి సమబందించిన ధరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా స్థాయి ప్రజావాణి కి రావాల్సిన అవసరం లేదని జూన్ 20 వరకు ప్రతి గ్రామం లో రెవిన్యూ అధికారులచే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని భూ సమస్యలు ఏమైనా ఉంటే ఆ గ్రామాలలో జరిగే రెవిన్యూ సదస్సులు లో అన్ని డాక్యుమెంట్స్ జత చేసి ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 31,ఎంపిడిఓలకి 11,హౌసింగ్ శాఖకి 4,సంక్షేమ శాఖకి సంబంధించి 3,మిగిలినా 15 దరఖాస్తులు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి వి వి అప్పారావు, డిఇఓ అశోక్, డి పి ఓ యాదగిరి,సిపిఓ కిషన్,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, డి సి ఓ పద్మ వెల్ఫేర్ డీవో శ్రీధర్ రెడ్డి సంక్షేమ అధికారులు శంకర్ శ్రీనివాస్ నాయక్ జగదీశ్వర్ రెడ్డి, గఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు





**చిట్యాల జూన్ 09(ప్రజా జ్యోతి)బీ** భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సోమవారం నాడు చిట్యాల మండలంలోని ఎలికట్టే గుండ్రంపల్లి గ్రామాలలో అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది ఈ 143,గుండ్రంపల్లి గ్రామంలో 98 దరఖాస్తులు అందజేసి అధికారుల నుండి రసీదు పొందారు అనంతరము తహసిల్దార్ జి కృష్ణ నాయక్ ఉప తహాసిల్దార్ విజయ పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యలతో సతమతమయ్యే రైతులు పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని అన్నారు మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను అర్డివో,కలెక్టర్ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ సర్వే రజనీకాంత్,ఆర్ ఐ లు అమర్నాథరెడ్డి,జాని షరీఫ్,సీనియర్ అసిస్టెంట్ శశిధర్,జూనియర్ అసిస్టెంట్లు కృష్ణవేణి,దయాకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు మొండిచేయి

తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలను అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఎదగకుండా బొంద పెడుతుందని ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ కోసం మాత్రమే వాడుకుంటుందని భారత రాష్ట్ర సమితి మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ జహంగీర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణలో మాయ మాటలతో 100 అబద్ధాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లింలకు ఇచ్చిన హామీ డిక్లరేషన్ లో అనేక అంశాలు పొందపరచి అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింల ప్రభావం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింలకు ఓటు బ్యాంకు కలిగి ఉందని ఆయన అన్నారు. అంతే కదా రాష్ట్రవ్యాప్తంగా 14 శాతం జనాభా కలిగిన ముస్లింలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లేదని అదేవిధంగా శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేలు కూడా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నాయకులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు

## ఈరమళ్ళ చంద్రయ్య నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**చిట్యాల జూన్ 09(ప్రజా జ్యోతి)బీ** చిన్న కాపర్తి గ్రామ సిపిఎం సీనియర్ సభ్యులు కా, ఈరమళ్ళ చంద్రయ్య ( 51) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలోని చంద్రయ్య ఇంటికి వారు సోమవారం నాడు వెళ్లి ఆయన మృతదేహం పై ఎర్ర జెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు చంద్రయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి,తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పట్టుదలగా పనిచేశారని కొనియాడారు.చంద్రయ్య మరణం సిపిఎం గ్రామ శాఖకు తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, కోనేటి రాములు, గ్రామ శాఖ నాయకులు రూపని ఇద్దయ్య, వీరమళ్ళ వెంకటేశ్వర్లు, లోడే విష్ణుమూర్తి, శిరసు హన్మయ్య,పేర్వారం రాములు, ఆవుల మల్లయ్య,నందిపాటి సైదులు,గుర్జ రాఘవులు, గణేష్, నర్సింహా, ప్రజా నాట్య మండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దండి

250 కోట్లతో కోదాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, జూన్ 9 (ప్రజా జ్యోతి):** పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లు, గ్లౌజులు, దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వంద రోజుల కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. కాలువలు వీధిలో చెత్తాచెదారాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కోదాడలో 250 కోట్లతో త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

-డాక్టర్. ఎన్ లింగయ్య

**నిడమనూరు,జూన్ 09(ప్రజాజ్యోతి):** ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని డాక్టర్. ఎన్ లింగయ్య అన్నారు.సోమవారం మండలంలోని బొక్కమంతుల పహాడ్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని కంపసాగర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్ లింగయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలని కోరారు. నేరుగా విత్తే వరి సాగు వల్లన కలిగే లాభాలను వివరించారు.అనంతరం శాస్త్రవేత శ్రీధర్ మాట్లాడుతూ యూరియా వాడకం, రసాయన మందుల పిచికారి, పంట అవసరాల కొనుగోలులో రశీదులను భద్రపారుచుట, సాగు నీటి సద్వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వానకాలంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని నిడమనూరు వ్యవసాయ ఏవో మునికృష్ణ అన్నారు. పంట మార్పిడీ, ప్రత్యామ్నాయ పంట ఉద్వారా భూసారం పెరుగుతుందన్నారు. అధిక దిగుబడులిచ్చే విత్తనాలు ఎంపిక చేసుకోవడంతో అధిక లాభాలు పొందవచ్చన్నారు. అవగాహన సదస్సులో ఏఈవో అనిల్, మాజీ సర్పంచ్ పిల్లి రమేష్, అభ్యుదయ రైతులు, ఏ.జానయ్య, సిహెచ్ మల్లారెడ్డి, యాదయ్య,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..



# శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు

**హుజూర్ నగర్ జూన్ 09 (ప్రజా జ్యోతి)**ఈ నెల 10, 11, 12 తేదీలలో పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు జరుగు సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు,మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. ఈశిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి జిల్లా కమిటీ




సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మకొమ్మ యోన, తురక వీరయ్య, రేపాకుల మురళి, చిన్న వీరమల్లు,రేపాకుల వీరస్వామి, పంగా వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితోనే భూ సమస్యలు పరిష్కారం

-నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య

నిడమనూరు,జూన్ 09,(ప్రజాజ్యోతి ):భూభారతితోనే భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం (2025) చేపుందని నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యంలు అన్నారు.భూ భారతి రెవిన్యూ సదస్సులు భూ భారతి చట్టం (2025 )అమలులో భాగంగా జూన్ 3 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలులో భాగంగా సోమవారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు రైతు వేదికలో భూభారతి రెవిన్యూ సదస్సులో నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య , నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతిసత్యంలు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకుంటే రెవిన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని పలువురు పేర్కొంటున్నారు . అనంతరం గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 100 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ -14, పెండింగ్ మ్యుటేషన్- 0, ఎస్




పెండింగ్ - 0,విస్తీర్ణం సవరణ- 3, భూమి స్వభావం- 0, ఆధార్ చేంజ్- 0, పిఓబి రిమూవల్ - 5,అసైన్ మెంట్ 04, ఇనాం 0,ఫౌతి 5,ఇతర- 69లుదరఖాస్తులు అందాయి. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి , సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హాఫీజ్, బి సైదులు, జే.ఈశ్వర్ , బి. ఆంజనేయులు, సిహెచ్ జనార్ధన్, అనిల్,రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



**చిట్యాల జూన్ 09(ప్రజా జ్యోతి)**బీ చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి గతంలో చిట్యాల నుండి ఉరుమడ్ల గ్రామం మీదుగా మునుగోడు వరకు అలాగే ఉరుమడ్ల నుండి హైదరాబాదుకు నైట్ హాల్ బస్సు ను,దేవరకొండ నుండి ఉరుమడ్ల మీదుగా యాదగిరిగుట్ట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన ఉరుమడ్ల గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,పల్లపు బుద్దుడు, పట్ల జనార్ధన్,పాకాల దినేష్,రూపనీ యాదయ్య,మర్రి రమేష్,మర్రి శ్రీకాంత్,ఉయ్యాల నరేష్,ఎలిమినేటి హరిప్రసాద్, జనపాల జానయ్య,బోయ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ జాతర



**మునగాల జూన్ 09 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం ఆకు పాముల గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతరను సోమవారం యాదవులు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ పెద్ద గొల్ల మాజీ సర్పంచ్ లిక్కి రామరాజు యాదవ్, లిక్కి కృష్ణంరాజు యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం మహిళలు పెద్ద ఎత్తున బోనాలు నెత్తిన పెట్టుకొని గంపలతో అమ్మవారికి ఊరేగింపు నిర్వహించి, అమ్మవారికి బోనాలు చెల్లించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మెంబర్ చింతల శ్రీనివాస్, పోతరాజు రాజుల వీరబాబు, గ్రీన్ ఫార్మసిటీ లిక్కి నాగేశ్వరరావు, రాజుల అంజయ్య, లిక్కిరాజు బొలిగోర్ల మట్టయ్య, రాజుల లక్ష్మీనారాయణ, రమేష్ బాబు, పోలంపల్లి వీరయ్య, జిల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

**సిద్దిపేట :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జీలు మొత్తం 88 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ జిల్లా

# మానవత్వం. మరువలేనిది

**నడిగూడెం, జూన్ 9 ,ప్రజా జ్యోతి:** సిరివెన్నెల నియోజకవర్గం బాణాల అబ్రహం , కోదాడ నియోజకవర్గం పరిధిలోని నడిగూడెం మండలానికి అదొక మారుమూల గ్రామం ఆ గ్రామంలో నేటి కాలంలో కూడా మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఆ యువ నాయకుడు ఇటీవల మండలంలోని అనేక గ్రామాలలో కాగిత రామ చంద్రపురం కరివిరాల నడిగూడెం , గ్రామాలలో అనేక నిలువ నీడలేని మరియు చీల్లిగవ్వలేని కడుబీదరికం లో కాలాన్ని నెట్టుకొస్తున్న అభాగ్యులకు అండగా యువనేత కదులుతున్నారు ఆయనే కాగిత రామచంద్రపురం సింగిల్ విండో చైర్మన్ గోటసుల రాజేష్ గౌడ్ . నడిగూడెం మండలం చెన్నకేశవపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో చనిపోయిన దార నరసయ్య , చింత గోపయ్య కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబాలకు అండగా ఉంటానని ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు 10000 ( పదివేల ) ఆర్థిక సాయం అందించిన పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ మృతుల కుటుంబాలకు అందజేశారు ఎదుటివారిని అభిమానించే గుణం మానవత్వానికే మరవరానిది ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం మా అదృష్టంగా భావిస్తున్నామని పలువురు బాధితులు తెలుపుతున్నారు , ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు డాక్టర్ కొత్త ఉపేందర్ , పప్పుల ఉపేందర్ పలువురు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

**కరీంనగర్ :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్షించారు. వివిధ కార్యక్రమాలు,పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శు భ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని,





తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు.

**ప్రజావాణికి 304 దరఖాస్తులు:**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డి.ఎం.డబ్ల్యూ.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలు తీర్చడానికే రెవెన్యూ సదస్సులు.

-ఆర్డిఓ సూర్యనారాయణ



**మునగాల జూన్ 09 (ప్రజా జ్యోతి):-**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక రైతు తమ గ్రామాలలో నిర్వహిస్తున్నటువంటి భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పరుచుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోదాడ డివిజనల్ రెవిన్యూ అధికారి సూర్యనారాయణ అన్నారు. మునగాల మండలం కలకోవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు భూ సమస్యలపై వివరించారు. భూ రెవెన్యూ సదస్సుకు వచ్చిన ఆర్డిఓ సూర్యనారాయణ ను, తాసిల్దార్ రామకృష్ణారెడ్డిని, ఆర్ఐ రామారావును కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొంపల్లి వీరబాబు లు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తాసిల్దార్ రామకృష్ణారెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, గన్న నరసింహారావు, దొంగరి అప్పారావు, పనస చిన్న శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి



**చందూరు జూన్ 9 (ప్రజా జ్యోతి):** చందూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా రోడ్డు వెంట ఉన్న వారి నివాస గృహాలు పూర్తిగా పోతున్నాయని తమకు పునరావాసం కల్పించి తమకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంగారుగడ్డ గ్రామంలో 66 మంది పైగా ఇల్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న రోడ్డు 20 ఫీట్లు కు అటుపక్క 10 ఫీట్లు, ఇటుపక్క 10 ఫీట్లు తీస్తే 40 ఫీట్ల రోడ్డు అవుతున్నది, ఎవరికి నష్టం వాటిల్లకుండా ఉంటున్నదని కలెక్టర్ కు విన్నవించారు. సానుకూలంగా వారు స్పందించి మీకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం డిపిఎల్ఓ కి, ఆర్డిఓ రమణారెడ్డి కి, చందూరు ఎమ్మార్వో కిరణ్మయి కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. త్వరలో ఎమ్మెల్యే దృష్టికి ఈ యొక్క విషయాన్ని తీసుకెళ్తామని చెప్పారు. అన్ని పార్టీల నేతలు తమకు సహకరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశానికి రోల్ మోడల్ గా భూ భారతి చట్టం





**రాష్ట్రవ్యాప్తంగా రానున్న మూడేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం**
**పది రోజుల్లో పైలట్ గ్రామాల్లో గృహప్రవేశాలు**
**వరి సాగులో నెంబర్ వన్ గా తెలంగాణ**
**పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం**
**- మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, కోమటిరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా**

**మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజాజ్యోతి ):** ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టు పెట్టైనా మొదటి విడత నే కాకుండా, రెండు, మూడు, నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామనిమొదటి విడతలోని యోజకవర్గానికి 3,500చొప్పున సుమారు 4లక్షలఇళ్ళు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని, రాబోయే వారం, పది రోజుల్లో పైలెట్ గ్రామాలలో గృహప్రవేశా లుచేసుకోబో తున్నామన్నారు. లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు పూర్తి చేసుకుంటే అంత త్వరగా బిల్లు చెల్లించి, పేదవాడి కల నెరవేర్చాలి అన్నదే తమ లక్ష్యమన్నారు. గతంలో కూడా తాము అధికారంలో ఉన్నప్పుడే అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చామని, అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లతో పేదలకు అందించాలన్నది ప్రభుత్వ నిర్ణయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని, ఆగస్టు 15 నాటికి భూ భారతి ద్వారా భూములు ఉన్న ఆసాములకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తామన్నారు. ఈ నెల 20 నుండి ఆగస్టు 15 నాటికి ఈ సమస్యలను పరిష్కరించనున్నామని భూభారతి చట్టాన్ని దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో పర్యటించి అన్ని విషయాలను క్రోడీకరించి అద్భుతమైన చట్టాన్ని తయారు చేసామన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో అధికారులే దరఖాస్తులు రాస్తారు. భూ సమస్యల పరిష్కారానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.తాహసిల్దార్, ఆర్డిఓ ,కలెక్టర్ తప్పులు చేస్తే సీసీఎల్ఏ వరకు అప్పీల్ చేసుకునే అధికారం ప్రజలకుఉందన్నారు. ధరణిలో ఇలాంటి అవకాశం లేదన్నారు. దేశానికి మన రెవెన్యూ వ్యవస్థ రోల్ మోడల్ గా ఉండబోతున్నదన్నారు. సాదా బై నామాలకు సంబంధించి 9 లక్షల 25 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి, ధరణిలో వీటి పరిష్కారానికి అవకాశం లేదు భూ భారతిలో అలాంటి అవకాశాన్ని కల్పించామన్నారు.ఆధార్ కార్డులాగే భూధార్ కార్డుని ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇస్తున్నామని, రానున్న 30 రోజుల్లో రాష్ట్రంలో ఆరు వేల మంది లైసెన్స్ డ్ సర్వేయర్ ల ను నియమించనున్నామన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం పదివేల 956 రెవిన్యూ గ్రామాలలో గ్రామ పాలన అధికారులను నియమించనున్నామన్నారు. ప్రతి డిసెంబర్ 31న జమాబంది ఏర్పాటు చేసేలా చట్టం లో పెట్టామన్నారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూచాలా ఏళ్ళ తర్వాత రాష్ట్రంలో పేదలకు ఇండ్లు వస్తున్నాయన్నారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో కృష్ణా నదిపై మిగిలిపోయిన ప్రాజెక్టులతో లిఫ్టులను మొదలు పెట్టి పూర్తి చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ మరమ్మత్తులకు త్వరలోనే ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. తమ హయాంలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ను పూర్తి చేస్తామని, 30 టీఎంసీల ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగు నిరందిస్తామన్నారు. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునియాదిగాని కాలువ పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ లో ఇప్పటివరకు పండించని విధంగా రికార్డు స్థాయిలో వరి ధాన్యాన్ని ఖరీఫ్, రబీలలో 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. వరి కొనుగోలు చెల్లింపుల లో భాగంగా 12 లక్షల మంది రైతులకు 15126 కోట్ల రూపాయలు చెల్లించామని, యాసంగి లోనే 73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. సన్నధాన్యానికి 500. బోనస్ ఇచ్చాము. సన్న బియ్యం కింద అర్హులైన ప్రతి ఆరు కిలోల బియ్యం చొప్పున ఇస్తున్నామని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిమాట్లాడుతూ. రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో పేదలు బాగుండాలని ప్రతి పేదవాడికి 5 లక్షలతో ఇళ్లు కట్టిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంపెదలందరు బాగా ఉండాలనేది మా ఆకాంక్ష అన్నారు. గత ప్రభుత్వం కావాలనే ఎస్ఎల్బీసీ పూర్తి చేయలేదన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన వారు 30 రోజుల్లో ఇళ్లు కట్టుకోవాలి, దశలవారీగా నిధులు మంజూరు చేస్తామన్నారు. సిమెంటు ,ఇటుక ,స్టీల్ ధరల నిర్ణయానికి మండల స్థాయిలో కమిటీలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తాసిల్దారులు ఇతర అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు,

**హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టయ్యారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లిన ఏపీ పోలీసులు సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి ఆయనను ఏపీకి తరలిస్తున్నారు. కొమ్మినేనిపై తుళ్లూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.ఓ టీవీ ఛానెల్లో డిబేట్ సందర్భంగా రాజధాని ప్రాంతంపై, అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద తాడికొండ పోలీసులు కేసు నమోదు చేశారు. సాక్షి టీవీపై సైతం కేసు నమోదు అయింది. మహిళలపై అనుచిత వ్యాఖల చేసిన కేసులో కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్, సాక్షి యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. 79, 196(1), 353(2), 299, 356(2), 61(1)ఃఔ, 67 ఎం-2008, 3(1)(జ), ౫అ, ౫ ఖూం ంఞబి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు.ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారని తనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులను కొమ్మినేని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ ఎందుకు వచ్చారని సైతం పోలీసులను గట్టిగా అడిగారు. మీపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది, కేసు దర్యాప్తులో భాగంగా అరెస్ట్ చేసినట్లు పోలీసులు ఆయనకు తెలిపారు. తనను ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించినా పోలీసులు తనకు సమాధానం చెప్పలేదని వాపోయారు. ఎఫ్ఆర్ కాపీని చూపించిన వెంటనే ఆయనను అరెస్టు చేసి పోలీసు వాహనంలో విజయవాడకు తరలిస్తున్నారు. ఇటీవల డిబేట్ సందర్భంగా అమరావతి మహిళలు వేశ్యలు అంటూ విశ్లేషకులు కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యల్ని సాక్షి యాజమాన్యం ఇప్పటికే ఖండించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని, సమస్యలు కొని తెచ్చుకోవడమేనని కొమ్మినేని శ్రీనివాసరావు సైతం ఆ వ్యాఖ్యల్ని ఖండించారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా పాలన సాగిస్తుందని కొమ్మినేని అన్నారు. తాను సీనియర్ సిటిజన్నని, సీనియర్ జర్నలిస్ట్ నని.. అయినా తన వరకు రెడ్బుక్ రాజ్యాంగం వచ్చిందని వ్యాఖ్యానించారు. తనపై నమోదైన కేసుకు సంబంధించి వివరాలు, ఫిర్యాదుదారు వివరాలు పోలీసులు చెప్పడం లేదన్నారు. ప్రజా గళాన్ని వినిపించేందుకు తాను డిబేట్ లలో పాల్గొంటానని.. తనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య ఉల్లంఘనేనని తన అరెస్ట్ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు.

## బస్ పాస్ ధరలను భారీగా పెంచిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి

**హైదరాబాద్ :** ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి సంస్థ షాకిచ్చింది. బస్ పాస్ ధరలను భారీగా పెంచింది. ఈ మేరకు బస్ పాస్ లపై ఆర్టీసి ప్రకటన చేసింది. ఇకనుంచి ఆర్టీసి బస్ పాస్ ధరలను 20 శాతం పెంచుతూ టిజీఎస్ఆర్టీసి యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. సామాన్య ప్రజలతో పాటు, స్టూడెంట్ పాస్ ధరలను కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆర్డినరీ బస్ పాస్ ధరను రూ.1,150 నుండి రూ.1,400 కు, మెట్రో ఎక్స్ ప్రెస్ పాస్ ధరను రూ.1300 నుండి రూ.1600 కు, మెట్రో డీలక్స్ పాస్ ధరను రూ.1450 నుండి రూ.1800 కు పెంచింది. పెరిగిన ధరలు ఈరోజు నుండే అమల్లోకి రానున్నట్లు ఆర్టీసి యజమాన్యం తెలిపింది. అయితే, బస్ పాస్ ధరలను పెంచడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయం

**వనపర్తి :** డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందున వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ ) ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా